# చెదిరిన శ్వేత సౌధ స్వప్నం

## హిల్లరీ క్లింటన్ – ఒక పరిచయం

---

**ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్**

ఎమెస్కో

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | చరిత్రపుటల్లో ఆమె జీవితం | 7 |
| 2. | పసితనంలోనే జీవిత పాఠాలు | 11 |
| 3. | రాజకీయాలతో పరిచయం | 17 |
| 4. | రిపబ్లికన్ నుంచి డెమోక్రాటిక్ వరకు... | 33 |
| 5. | ప్రణయంగా మారిన పరిచయం | 45 |
| 6. | దారులు వేరైనా మారని ప్రేమ | 56 |
| 7. | నిక్సన్‌ను నిలదీయాలనుకున్న మహిళ | 62 |
| 8. | బిల్ కోసం త్యాగం | 70 |
| 9. | ఇల్లు కొని ఇల్లాలుగా మార్చుకున్న బిల్ | 75 |
| 10. | న్యాయవాది నుంచి గవర్నర్ సతీమణిగా.. | 80 |
| 11. | తల్లి అయిన హిల్లరీ | 87 |
| 12. | బిల్ నీడగా, తోడుగా.. | 92 |
| 13. | భర్తను దేశాధ్యక్షుణ్ణి చేసిన స్త్రీ | 104 |
| 14. | శ్వేత సౌధంలో మహారాణి | 114 |
| 15. | మోనికా సృష్టించిన తుఫాను | 139 |
| 16. | న్యూ యార్క్ సెనేటర్‌గా.. | 147 |
| 17. | సెప్టెంబర్ 11, 2001 | 156 |
| 18. | ఒబామాతో పోటీ..! | 160 |
| 19. | విదేశాంగ కార్యదర్శిగా.. | 163 |
| 20. | చెదిరిన శ్వేత సౌధ స్వప్నం | 172 |

# 1
# చరిత్రపుటల్లో ఆమె జీవితం

ఆమె బాల్యం అనేక కష్టాల్లో గడిచింది.

ఆమె తండ్రి కట్టుదిట్టమైన క్రమశిక్షణలో పెరిగింది.

కొత్త బట్టలు కొనాలన్నా తండ్రి అంత సులువుగా అంగీకరించేవాడు కాదు.

చిన్నతనంలోనే డబ్బులు సంపాదించేందుకు ఆమె చిన్న చిన్న ఉద్యోగాలు చేయాల్సి వచ్చేది.

అలాంటి ఆమె జీవితంలో అంచెలంచెలుగా పైకి ఎదిగింది. చివరకు ఆమె అమెరికా అధ్యక్షపదవికే పోటీ చేసే తొలి మహిళగా రంగంలోకి దిగింది.

ఆమె ఎవరో కాదు... హిల్లరీ రోథమ్. అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ సతీమణి.

బాల్యంలో తండ్రి అభిప్రాయాలను గౌరవించి రిపబ్లికన్ పార్టీకి మద్దతునిచ్చినప్పటికీ, తర్వాత ఆమె సామాన్యుల కడగండ్లకు, కష్టాలకు కరిగిపోయి డెమోక్రాటిక్ పార్టీకి అండగా నిలిచింది. పాఠశాలనుంచి యూనివర్సిటీ దాకా అనేక కార్యక్రమాలను నిర్వహించి, తన అనర్గళ వాక్పటిమను ప్రదర్శించి, తన నాయకత్వప్రతిభను పిన్ననాడే నిరూపించుకుంది. న్యాయకళాశాలలో చదువుకుంటున్న తన సహచరుడు బిల్ క్లింటన్‌ను ప్రేమించి పెళ్లి చేసుకుని, అతడి జీవిత భాగస్వామిగా మారింది. ఎన్నికల్లో ఆసక్తి ప్రదర్శించిన క్లింటన్ రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదగడానికి ఆమె తోడ్పడి, అతడి విజయానికి సారథిగా నిలిచింది. చివరకు ప్రథమ మహిళగా అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ సతీమణిగా వైట్‌హౌస్‌లోకి అడుగుపెట్టింది. క్లింటన్‌పై వచ్చిన అనేక ఆరోపణల్ని తానే ఎదుర్కొని